క్లుప్తంగా

అకాల వర్షం



గీసుకొండ : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పంటల నష్టం వాటిల్లింది. సుమారు అరగంటపాటు గాలిదుమారంతో మొదలై వర్షం కురవడంతో పలువురు రైతులకు చెందిన మామిడి, మునగ తోటలకు కొంత నష్టం వాటిల్లిందని సమాచారం. గ్రామాల్లో వర్షపు నీరు ఏరులై పారింది. ఇళ్లల్లోకి, దుకాణాల్లోకి నీరు చేరింది. నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని ఉపాధ్యాయులకు ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో నేటి (మంగళవారం) నుంచి వృత్యంతర శిక్షణ ఉంటుందని ఎంఈఓ బైరి సరళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రోజులపాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు శిక్షణకు విధిగా హాజరు కావాలని కోరారు.

ఎస్‌జీటీలు, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలకు..

దుగ్గొండి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ), ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలకు నేటి నుంచి ఐదు రోజులపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో శిక్షణ తరగతులు ఉంటాయని ఎంఈఓ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాల్లో రిసోర్స్‌పర్సన్లు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని వివరించారు. ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అన్నదానం



రాయపర్తి : మండలంలోని సూర్యతండాలో హనుమాన్ మాలధారులు సోమవారం అన్నదానం చేశారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి మూనావత్ రవినాయక్, మాలధారులు మూనావత్ శంకర్‌నాయక్, హలావత్ సుమన్, బాలాజీ, యాకయ్య, దేవేందర్, జగన్, వెంకన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండలంలోని గవిచర్లకు చెందిన ఆగపాటి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి స్థానిక కౌండిన్య పరపతి సంఘం సభ్యులు సోమవారం రూ.10 వేల సాయం అందజేశారు. తొలుత శ్రీనివాస్ చిత్రపటానికి సభ్యులు నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు గుళ్లపల్లి ఉమేందర్, చెరుకు యాదగిరి, మచ్చ వెంకన్న, గుళ్లపల్లి శ్రీనివాస్, మండపురి కొమురయ్య, దొనికెల తిరుపతి, గుళ్లపల్లి వెంకన్న, గడ్డం వెంకటేశ్వర్లు, రవి, గోపగాని రాజు, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి



పర్వతగిరి : మండలంలోని బూరుగుమల్లకు చెందిన అలువాల శివయ్య సోమవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు రాపాక రాజశేఖర్, బీఆర్‌ఎస్ యూత్ మండల నాయకుడు చిన్నపెల్లి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

రేపటితో 'దోస్త్' ముగింపు

పరకాల : డిగ్రీ ప్రవేశానికి దోస్త్ దరఖాస్తుల స్వీకరణ రేపటి (ఈనెల 21)తో ముగియనుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం తోశ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులు తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

'బీ' బ్లాక్ ప్రారంభం ఎప్పుడో?

- ప్రభుత్వ ఆస్పత్రిలో ఐపీ రోగులకు తిప్పలు
- పరికరాలు, సిబ్బంది కొరత



నర్సంపేట రూరల్ : నర్సంపేట ప్రజలకు వైద్యం అందించేందుకు 50 పడకలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉండగా ప్రభుత్వం దాన్ని 250 పడకల ఆస్పత్రిగా ఉన్నతీకరించడంతోపాటు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసింది. ఆస్పత్రి పాత భవనాన్ని 80 పడకలతో నడిపిస్తుండగా దాత దొడ్డ మోహన్‌రావు సమకూర్చిన 18 ఎకరాల భూమిలో మూడు బ్లాకులతో ఆస్పత్రి నూతన భవన నిర్మాణం చేపట్టారు. భవనంలోని 'ఏ', 'సీ' బ్లాక్‌ల పనులు పూర్తి కావడంతో వైద్య కళాశాల విద్యార్థులకు 2024–25 విద్యాసంవత్సర తరగతులు ప్రారంభించారు. తాత్కాలికంగా ఓపీ సేవలు 'ఏ' బ్లాక్‌లో అందిస్తున్నారు. 'బీ' బ్లాక్ పనులు పూర్తి కాకపోవడంతో ఐపీ (ఇన్‌పెషెంట్) సేవలు పాత ఆస్పత్రి భవనంలోనే కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొంది. 'బీ' బ్లాక్ భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో రోగులు ఆస్పత్రి కొత్త, పాత భవనాలకు ప్రదక్షిణ చేయాల్సిన దుస్థితి నెలకొంది.

ఐపీ రోగులకు తిప్పలు

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, సంగెం, పర్వతగిరి, గీసుగొండ, ములుగు జిల్లాలోని మల్లంపల్లి, మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు, తదతర మండలాల నుంచి రోగులు రావడం పరిపాటి. ఇక్కడ సేవలు అరకొరగా ఉండడంతో రోగులను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి రెఫర్ చేస్తున్న పరిస్థితి కనపడుతోంది. సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో రోగుల తాకిడి సహజం. ఆస్పత్రి పాత భవనంలో 80 పడకలే ఉండడంతో ఒక్కో బెడ్‌పై ఇద్దరికి చికిత్స అందించాల్సి వస్తోంది. ఐపీ సేవలు కొత్త ఆస్పత్రిలో ప్రారంభించాలంటే 'బీ' బ్లాక్ పనులు పూర్తి కావాల్సిందే. 'బీ' బ్లాక్ పనులు పూర్తి చేస్తేనే రోగులకు అత్యవసర సేవలు ప్రారంభించే అవకాశం ఉంటుంది.

పరికరాలు, సిబ్బంది కొరత

ప్రభుత్వ ఆస్పత్రిలో 'బీ' బ్లాక్ భవన నిర్మాణ పనులు 95 శాతం పూర్తి చేశారు. మిగతా పనులు పూర్తయితే భవనాన్ని వినియోగంలోకి తీసుకొస్తారు. ఆస్పత్రిలో శస్త్రచికిత్సలు నిర్వహించడానికి అవసరమైన పరికరాలు ఇంకా అందలేదు. దీంతో ఎక్స్‌–రే, సీటీ, తదితర పరికరాలు కూడా ఇంకా ఆస్పత్రికి రాలేదు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి 'బీ' బ్లాక్ నిర్మాణం పూర్తి చేయించడంతోపాటు పరికరాలు అందిస్తే రోగులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయి.

త్వరలోనే ఐపీ సేవలు



ఆస్పత్రి నూతన భవనంలో త్వరలోనే ఐపీ సేవలు ప్రారంభిస్తాం. 'బీ' బ్లాక్ భవన నిర్మాణ పనులు మరో 5 శాతం పూర్తి కావాల్సి ఉంది. పరికరాలు, సిబ్బంది కొరత ఉంది. 'బీ' బ్లాక్ పూర్తి కాగానే శస్త్రచికిత్సలు, ఐపీ సేవలు అందుతాయి. పరికరాలు సమకూర్చుకోవడం, సిబ్బంది నియామక విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాము.

– మోహన్‌దాస్, ప్రిన్సిపాల్, మెడికల్ కళాశాల

సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



నర్సంపేట : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బాబు

నర్సంపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఈసంపెల్లి బాబు కోరారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో సుందరయ్య 40వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి బాబు నివాళులర్పించి మాట్లాడారు. అగ్రకులంలో జన్మించి వందలాది ఎకరాల సొంత ఆస్తిని పేదలకు పంచారని, పార్లమెంటుకు సైకిల్‌పై వెళ్లి ప్రజాసమస్యలపై గళమెత్తారని గుర్తు చేశారు. బూర్జువా పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, శ్రీధర్, బాలకృష్ణ, రాజు, మలహాల్‌రావు, అనిల్, స్వప్న, ఇంద్ర, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సుందరయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ మాట్లాడారు. ప్రాణం ఉన్నంత వరకు కమ్యూనిస్టుగా పీడిత ప్రజల పక్షాన నిలిచారని కీర్తించారు. సుందరయ్య జీవితం యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో నాయకులు కడియాల వీరాచారి, బొడిగె సమ్మయ్య, గంగారపు లింగయ్య, ఇస్లావత్ నెహ్రూ, ఈర్ల రవి, దామ సాంబయ్య, నాగెల్లి శ్రీనివాస్, గోనెల నరహరి, వేముల రామ్మూర్తి, బత్తిని మల్లయ్య, గుమ్మడి వేణు, చింతకింది శ్రీహరి, తంగెళ్ల భాస్కర్, వేణు, పులి చక్రపాణి, బొడిగె నారాయణ స్వామి, మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లిలో..

ప్రజాసేవలే 'ఎస్‌ఆర్‌ఆర్' ధ్యేయం

- చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : ప్రజలకు సేవలు అందించడమే ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ధ్యేయమని చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆరెగూడెంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈనెల 22న ఆలయంలో తలపెట్టిన ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్టా మహోత్సవ ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పండుగ నిర్వహణ కోసం రూ.21 వేల సాయం అందజేశారు. తొలుత మండలంలోని మహబూబ్‌నగర్‌లో బీరెల్లి మహేందర్, రాయపర్తిలో ఇమాంబీ, ఆరెగూడెంలో ఇంగిలి మోహన్ ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందగా బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులతోపాటు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. మండల ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తానని చెప్పారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, నాయకులు లేతాకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోశ్ గౌడ్, ఐత రాంచందర్, గారె నర్సయ్య, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, అమ్మిరెడ్డి, కొమ్ము రాజు, ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆరెగూడెంలో హనుమాన్ భక్తులతో శ్రీనివాస్‌రెడ్డి

ఆయిల్‌పామ్ రైతులూ.. ఆందోళన వద్దు



రైతులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఓ సుస్మిత

- డివిజన్ ఉద్యానశాఖ అధికారి సుస్మిత

ఐనవోలు : ఆయిల్ పామ్ సాగుచేసే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డివిజన్ ఉద్యానశాఖ అధికారి సుస్మిత భరోసా కల్పించారు. మండలంలోని కక్కిరాలపల్లి రెవెన్యూ పరిధిలోని పెరుమాండ్లగూడెం గ్రామానికి చెందిన వరగంటి కొమ్మాలు, చేరాలు ఆయిల్‌పామ్ క్షేత్రంలో సోమవారం ఉద్యానశాఖ, కేఎన్ బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఓ సుస్మిత మాట్లాడుతూ.. ఆయిల్ పామ్‌లో ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులు, డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానంతో పాటు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులు మంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడికి కృషి చేయాలన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ టన్ను ధర రూ.21 వేలు ఉందని తెలిపారు. కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ వారు రెండు చోట్ల భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి, ఎల్కతుర్తి మండలంలోని బావ్‌పేట్‌లో ఆయిల్ పామ్ గెలల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కేఎన్ బయో జిల్లా మేనేజర్ రంజిత్, ఫీల్డ్ ఆఫీసర్ విక్రమ్, నాథన్, రైతులు శ్రీనివాస్, రాజిరెడ్డితో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

'జనావాసాల్లో పౌల్ట్రీఫామ్ ఏర్పాటు చేయొద్దు'

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయిలోని ఎస్సీ కాలనీ సమీపంలో పౌల్ట్రీఫామ్ ఏర్పాటు చేయొద్దని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వరంగల్ నగరానికి చెందిన ఓ వ్యాపారవేత్త పౌల్ట్రీఫామ్ ఏర్పాటు కోసం భారీ షెడ్ నిర్మించేందుకు సోమవారం ముగ్గు పోసి పనులు ప్రారంభించగా కాలనీవాసులతోపాటు గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కాలనీవాసులు, స్థానికులు మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల క్రితం సదరు వ్యాపారవేత్త పౌల్ట్రీఫామ్ ఏర్పాటు చేయగా అడ్డుకున్నామని చెప్పారు. మరో పౌల్ట్రీఫామ్ ఏర్పాటు చేయబోనంటూ నాడు హామీ ఇచ్చాడని తెలిపారు. మళ్లీ కొత్తగా మరో పౌల్ట్రీఫామ్ ఏర్పాటు చేసేందుకు పనులు చేపడుతున్నాడని వివరించారు. జనావాసాలకు సమీపంలో పౌల్ట్రీఫామ్ ఏర్పాటు వల్ల వర్షాకాలంలో కంపు వాసనతో రోగాల బారిన పడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నాని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి పౌల్ట్రీఫామ్ ఏర్పాటు అనుమతి రద్దు చేయాలని కోరారు.

సైలానీ బాబా ఉత్సవాలకు భారీ బందోబస్తు

దామెర : సైలానీ బాబా దర్గాలో ఈనెల 21 నుంచి నిర్వహించనున్న ఉత్సవాలకు భారీ బందోబస్తు చేపట్టనున్నట్లు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ అన్నారు. మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలో గల సైలానిబాబా దర్గాలో ఈనెల 21 నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న 118వ గంధం ఉర్సు ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మహ్మద్ అబ్దుల్ హమీద్ షాతో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బారికేడ్లు ఏర్పాటుచేసి పార్కింగ్‌కు వెళ్లే వాహనాలను మళ్లించాలని అన్నారు. ఆయన వెంట పరకాల ఏసీపీ సతీశ్‌బాబు, శాయంపేట సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్, ఆమీర్‌బాబా, తదితరులు ఉన్నారు.

అందుబాటులో జనుము, జీలుగ విత్తనాలు

దామెర : రైతులకు సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ అల్లె రాకేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండలోని వడ్డెపల్లి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు లభించనున్నట్లు తెలిపారు. జీలుగ 30 కిలోల బస్తా సబ్సిడీ వాటా మిహాయించి రూ.2,137 ఉంటుందని తెలిపారు. జనుము 40 కిలోల బస్తా సబ్సిడీ వాటా మినహాయించి రూ.2,510 ఉంటుందని, ఆసక్తి కలిగిన రైతులు పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు రైతు సేవాకేంద్రంలో సమర్పించి విత్తనాలు పొందాలని కోరారు.

అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

ఐనవోలు : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు అల్లం సోమయ్య ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కంజర్ల రమేశ్, మాజీ ఉప సర్పంచ్ బొల్లం ప్రకాశ్, మాజీ వార్డు సభ్యుడు కాటబోయిన కుమారస్వామితో పాటు సుమారు 20 మంది నాయకులు కక్కిరాలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్మల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రమేశ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హులైన వారి ఎంపిక జరిగిందన్నారు. ఎంపిక జాబితాను నోటీస్ బోర్డుపై అంటించి అభ్యంతరాలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు అదే పార్టీకి చెందిన వారితో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసుకుని తమకు నచ్చిన వారికి ఇళ్ల కేటాయింపు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందించిన వారిలో యాదగిరిరావు, భిక్షపతి, యాదగిరి, వెంకటేశ్వర్‌రావు, కుమారస్వామి, నాగరాజు, రఫిక్, కుమార్, కృష్ణ, బాబు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద, పక్కన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : రైతులు నష్టపోకుండా ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు. పట్టణంలోని రైతు వేదికలో కలెక్టర్ సత్యశారదతో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లతో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో కొనుగోళ్ల ప్రక్రియపై ఎమ్మెల్యే మాధవరెడ్డి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. 1638 రకం ధాన్యాన్ని గ్రేడ్ 'ఏ' కింద పరిగణించి వాటిని తిరస్కరించకుండా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కువ నూకలు వస్తున్నాయని, బాయిల్డ్ రైస్ కింద తీసుకోవడానికి అనుమతించాలని మిల్లర్లు ఎమ్మెల్యేను కోరగా సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

వేగంగా చర్యలు తీసుకోండి..

కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ నియోజకవర్గంలో 107 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ అంచనా లక్ష్యం కాగా ఇప్పటివరకు కేవలం 31.54 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. ఇంకా 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మేరకు లారీలు సమకూర్చాలని జిల్లా రవాణా అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, డీఆర్డీఓ కౌసల్యదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఆర్డీఓ ఉమారాణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

- ఉద్యాన శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ హారిక



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ హారిక

గీసుకొండ : రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయ, వరంగల్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.హారిక చెప్పారు. మండలంలోని మచ్చాపూర్‌లో సోమవారం నిర్వహించిన 'రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. వేసవి కాలంలో రైతులు భూసార పరీక్షలు చేయించుకుని అధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించుకోవాలని సూచించారు. మోతాదుకు మించి పురుగులు, తెగుళ్ల నివారణ మందులు పిచికారీ చేయొద్దని చెప్పారు. భూసారం తెలిస్తేనే లాభాలు తెచ్చిపెట్టే పంటలకు ఎంపిక చేసి సాగు చేయవచ్చని తెలిపారు. ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం కన్సల్టెంట్ పి.సారంగం మాట్లాడుతూ వరిలో వెదజల్లే, పత్తిలో అధిక సాంద్రత పద్ధతుల్లో సాగు విధానాన్ని ఆచరించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.స్వాతి మాట్లాడుతూ డ్రిప్ పద్ధతి ద్వారా సాగునీటిని ఆదా చేసుకోవడంతోపాటు అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి (ఏఓ) హరిప్రసాద్ బాబు మాట్లాడుతూ కొందరు ఆంధ్రప్రదేశ్ నుంచి కలుపు మందులను తట్టుకునే పత్తి రకాలంటూ తెలంగాణ విక్రయిస్తున్నాని చెప్పారు. అలాంటి రకాలను రాష్ట్రంలో ప్రభుత్వం నిషేధించిందని వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ రజని, పంచాయతీ కార్యదర్శి సునీత, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణతో నైపుణ్యాల పెంపు

- హెచ్‌ఎం రమేశ్‌బాబు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం రమేశ్‌బాబు, ఉపాధ్యాయులు

పర్వతగిరి : వేసవి శిక్షణతో బాలల్లో అంతర్లీనంగా దాగి ఉన్న నైపుణ్యాలను పెంపొందుతాయని స్థానిక జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పాక రమేశ్‌బాబు తెలిపారు. ఆ స్కూల్‌లో 15 రోజుల పాటు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేసుకోకుండా క్రీడలు, జీవన నైపుణ్యాలపై అవగాహన పెంచుకునేలా శిబిరం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. శిబిరానికి నూరు శాతం హాజరైన విద్యార్థి హరిప్రసాద్‌ను అభినందించారు. అనంతరం విద్యార్థులకు క్రికెట్, క్యారమ్స్, స్కిప్పింగ్, డ్రాయింగ్, సాంగ్స్, డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లిష్, తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వలంటీర్లు మహంకాళి రామస్వామి, అనిల్‌కుమార్, పీఈటి సుప్రజ, జయరావు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి పొదుపుతో సామాజిక అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న మహమ్మద్ ఉస్మాన్

- పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు ఉస్మాన్

నర్సంపేట రూరల్ : సమష్టి పొదుపుతో సామాజిక అభివృద్ధి సాధించగలమని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ తెలిపారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లిలో చంద్ర పురుషుల పొదుపు సంఘం 19వ వార్షికోత్సవ మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ ఏడాది మార్చి వరకు 410 మంది సభ్యులతో సంఘం నడుస్తుండగా సభ్యుల వాటాధనం రూ.60.76 లక్షలు ఉన్నట్టు కోశాధికారి నివేదిక ప్రవేశపెట్టారు. సభకు సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షత వహించగా అతిథిగా ఉస్మాన్ హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రజలల్లో సమిష్టిగా పొదుపు చేసుకునే అలవాటు చేసి సంఘటిత సహకార శక్తి పెంపొందించడానికి స్వకృషి ఉద్యమం పని చేస్తుందని తెలిపారు. సమర్థవంతమైన సేవలతో సభ్యుల ఆర్థిక, సాంఘిక స్థితి మెరుగుపరుస్తామని చెప్పారు. సభ్యుల ఆర్థిక అవసరాలను తీర్చడంలో స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు ఉపయోగపడతాయని వివరించారు. అనంతరం కమిటీని ఉస్మాన్ ప్రకటించారు. అధ్యక్షుడిగా కందుల శ్రీనివాస్ పదోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వడ్డెపల్లి మృత్యుంజ ఎన్నికైన నట్టు వెల్లడించారు. ఉత్తమ సభ్యుడిగా వరంగంటి ప్రవీణ్‌రెడ్డి, ఉత్తమ పాలకవర్గ సభ్యులుగా బాషబోయిన రాజు, ఉప్పుల రాజు, బానోత్ రమేష్, కందుల శ్రీనివాస్ ఎంపికవగా వారిని జ్ఞాపికలు అందించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బానోత్ రమేశ్, బాషబోయిన రాజు, పాక రాజయ్య, సలపాల ప్రభాకర్, బాషబోయిన చరణ్‌రాజ్, మామిడి ఐల్లయ్య, ఉప్పుల రాజు, బానోత్ సాంబయ్య, అజ్మీర జితేందర్, సయ్యద్ బషీర్, తదితరులు పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

ఖిలా వరంగల్: నవమాసాలు మోసి జన్మనిచ్చిన కన్న తల్లికి కొడుకు తలకొరివి పెట్టకుండా మొఖం చాటేయగా..కుమార్తె అన్ని తానై తల్లికి దహన సంస్కారాలు నిర్వహించిన ఘటన కరీమాబాద్‌లో సోమవారం చోటు చేసుకుంది. లక్ష్మీనగర్ తారకరామ కాలనీ చెందిన రాచర్ల నాగమ్మ (70)కు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు మృతి చెందగా.. చిన్నకుమారుడు ఇంటిని తన భార్యపై మార్చేసుకొని తల్లిని ఇంటి నుంచి గెంటేశారు. తన బిడ్డలు శోభారాణి, సంధ్యారాణి, శివజ్యోతి తల్లి బాగోగులు చేసుకుంటున్నారు. సోమవారం ఉదయం నాగమ్మ మృతి చెందగా..కుమార్తెలు తన అన్న రాజ్‌కుమార్ సమాచారం అందజేసినా దహన సంస్కారాలు నిర్వహించేందుకు మొఖం చాటేశారు. చిన్న కుమార్తె శివ జ్యోతి తలకొరివి పెట్టి తల్లి రుణం తీర్చుకుంది.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట)
కె. రమేష్ (S.R) : 9441304664 (నర్సంపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944